కథ

# సెలక్షన్ ఆఫ్ బెటర్ హాఫ్

బొమ్మిడి అచ్చారావు

"ఈ వేసవిలో బాబు పెళ్ళి జరిపించేద్దామండి" అన్నది రాజ్యలక్ష్మి.

"అని మనమనుకుంటే సరిపోదాయ్, మనవాడు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలి కదా...!" లా పాయింట్ తీశాడు చక్రవర్తి.

"వాడికి మా తమ్ముడి కూతురంటే చాలా ఇష్టం. నేను చెపితే కాదనడు" చెప్పింది ధీమాగా రాజ్యలక్ష్మి.

"ఆహా, అలాగేం? వాడు నా చెల్లెలి కూతురు శ్రీపద మీద మనసు పడినట్టు నాకెప్పుడో తెలుసు. వాడికి శ్రీపద రాసిపెట్టి వుంది" అన్నాడు చక్రవర్తి.

"అదేం కుదరదు. నా మేనకోడలు ప్రమద ఆశలన్నీ వాడి మీదే పెట్టుకుని బతుకుతోంది. ఈ సంవత్సరంతో దాని డిగ్రీ పూర్తయిపోతుంది. కట్నం కూడా భారీగానే ఇస్తాడు మా తమ్ముడు".

"మా చెల్లెలు కూడా భారీగానే ముట్టచెపుతుంది. ప్రమద కూడా కంప్యూటర్ బి.ఎస్సీ చేస్తోంది. బాబు కంప్యూటర్ ఇంజనీరు. ఇద్దరూ హాయిగా ఉద్యోగాలు చేసుకుంటారు. ఫారిన్ కూడా వెళ్ళే ఛాన్సులున్నాయి" చెప్పాడు చక్రవర్తి.

"చూడండి. మనిద్దరం వాదులాడుకోవడమెందుకు? బాబు వచ్చాక వాడినే అడిగేద్దాం" – వాడికే పిల్ల ఇష్టమో!"

"వాడు ఈ ఇద్దర్నీ కాదని వేరే పిల్లని ఎన్నుకుంటే...?" చక్రవర్తి మళ్ళీ లా పాయింటు తీశాడు.

"నా బాబు ఎన్నటికీ అలా చెయ్యడు. వాడు నా పెంపకంలో పెరిగిన వాడండీ. నేనన్నా, నా మాటన్నా వాడికెంతో గౌరవం. తప్పకుండా ప్రమదనే ఇష్టపడతాడు" అన్నది రాజ్యలక్ష్మి.

"మళ్ళీ మొదటికొచ్చావు. శశాంక్ రానీ, వాడినే అడుగుదాం" అని చక్రవర్తి అంటుండగానే బయట మోటర్ బైక్ శబ్దం వినిపించింది.

ఆ తర్వాత రెండు నిమిషాలకు బ్రీఫ్ కేస్ పట్టుకుని శశాంక్‌లోని కొచ్చాడు.

సోఫాలో కూచుని షూ లేసెస్ విప్పకుంటూ "ఏంటీ డాడీ, ఏదో సీరియస్ డిస్కషన్ జరుగుతున్నట్టుందే వాతావరణం!" అన్నాడు శశాంక్ అమ్మను, నాన్నను మార్చి చూస్తూ.

"అదే నాన్నా, నీ పెళ్ళి సంగతి ముచ్చటించుకుంటున్నాం" మురిపెంగా చెప్పింది రాజ్యలక్ష్మి.

"ప్రమదను చేసుకోమని నువ్వు, శ్రీపదను చేసుకోమని డాడీ – ఇదెప్పుడు ఉన్నదేగా...!" నవ్వేశాడు శశాంక్.

"అలా ఒక నవ్వుతో కొట్టి పారెయ్యకు శశీ! నువ్వు వాళ్ళిద్దరిలో ఎవర్నోకర్ని సెలక్టు చేసుకో! అది నీ ఇష్టాయిష్టాలకే వదిలేస్తున్నాం. ఇద్దరూ అందంలోను, చదువులోను హోదాలోను ఒకరికొకరు తీసిపోరు. వాళ్ళ పేర్లు ఎంత దగ్గరగా వున్నాయో, తక్కిన అన్ని అంశాల్లోను ఇద్దరికీ ఎంతో పోలిక వుంది. వాళ్ళిద్దర్లో నువ్వు ఎవర్ని చేసుకున్నా మా కిష్టమే! రెండో వాళ్ళను మేము నచ్చ చెప్పకుంటాం" అన్నాడు చక్రవర్తి.

"వాళ్ళిద్దర్లో ఎవరి చదువూ పూర్తవులేదు కదా! అప్పుడే తొందరెందుకు?" వాయిదా వేయడానికి ప్రయత్నించాడు శశాంక్.

"డిగ్రీతో ఆపెయ్యాలని మా తమ్ముడు నిర్ణయించుకున్నాడు. మీ మేనత్తకూడా అదే అభిప్రాయంతో వుంది. నీ కిష్టమైతే పై చదువులకు పంపించుకోవచ్చు" అన్నది రాజ్యలక్ష్మి.

శశాంక్ కాసేపు మాట్లాడలేదు. శశాంక్ మనోఫలకం మీద శ్రీపద, ప్రమద పక్కపక్కనే నిల్చున్నారు. అందంలోను, ఒడ్డు పొడవులోను, మేని ఛాయలోను ఇద్దరూ సమ ఉజ్జీలే! ఇద్దరూ చదివేది బి.ఎస్సీనే! ఒకరు కంప్యూటర్స్ అయితే మరొకరు ఎలక్ట్రానిక్స్. మేనత్త, మేనమామ కుటుంబాలు రెండూ సంపన్నమైనవే! వద్దన్నా కట్నకానుకలు పెట్టే తీరతారు. ఇద్దర్లో ఎవరికీ అక్క చెల్లెళ్ళు అన్నతమ్ములు లేరు. ఏకైక సంతానం.

"ఏం బాబూ మాట్లాడవు? ఈ వేసవిలో నీ పెళ్ళి జరిపేస్తాం. ఏప్రిల్లో వాళ్ళ పరీక్షలయిపోతాయి కూడా!" చెప్పింది రాజ్యలక్ష్మి.

"సరేనమ్మా, మీ ఇష్టం... అయితే నేను అత్తయ్య వాళ్ళింటికి వెళ్ళి శ్రీపదను, మామయ్య వాళ్ళింటికి వెళ్ళి ప్రమదను ఓ రెండు రోజులు దగ్గరుండి బాగా పరిశీలిస్తాను. వాళ్ళ అలవాట్లు, అభిరుచులు, వారి మానసిక ప్రవృత్తి నాపట్ల వారికున్న ప్రేమానురాగాలు – పరీక్షించి ఓ నిర్ణయానికొస్తాను" అన్నాడు శశాంక్.

"ఓ.కే! ముందు ఎవరింటికి వెళ్తావో చెప్ప నువ్వొస్తున్నట్టు ఫోన్‌చేసి చెవుతాను" ఫోన్‌వైపు నడిచాడు చక్రవర్తి.

"ఫోన్ చెయ్యొద్దు. సర్‌ప్రైజ్ విజిట్ చేస్తాను. ఎలాగూ నాలుగు రోజుల్లో సంక్రాంతి సెలవులు వస్తున్నాయి కదా. ముందుగా మామయ్య వాళ్ళింటికి వెళ్తాను" అన్నాడు శశాంక్.

రాజ్యలక్ష్మి మురిసిపోతూ "నే చెప్పలా, బాబుకు నేనంటే ఎంతో గౌరవమని! అందుకే ముందు మా తమ్ముడి ఇంటికి ప్రయాణం పెట్టుకున్నాడు. వెళ్ళిరా బాబు, నీకు ప్రమద ఖచ్చితంగా నచ్చి తీరుతుంది. ఆ పిల్ల అందం చిదిపి దీపం పెట్టుకోవచ్చు!" అంది.

"శ్రీపద మిస్ యూనివర్స్ లెవెల్ పిల్ల. నీ మేనకోడలికి ఎందులోనూ తీసిపోదు" చక్రవర్తి గర్వంగా చెప్పాడు.

"డాడీ... మమ్మీ... ఒక్క వారం రోజులుండండి. రిజల్టు వెల్లడిస్తాను కదా!" అన్నాడు శశాంక్.

* * *

"రావోయ్ రా! ఏంటి చెప్పా పెట్టకుండా వచ్చావు? ఒక్క ఫోన్ కొడితే స్టేషన్‌కొచ్చి రిసీవ్ చేసుకునేవాణ్ణి కదా!" నొచ్చుకున్నాడు ఆదిత్యమూర్తి.

"అనుకోకుండా ఆఫీసు పని తగిలింది మామయ్యా. ఓ సారి చూసి పోదామని మీ వూళ్ళో ఆగాను" చెప్పాడు శశాంక్.

"ఏమోయ్, ఎవరొచ్చారో చూడు. అల్లుడు - శశాంక్ వచ్చాడు..." భార్యను పిలిచాడు ఆదిత్యమూర్తి.

మాధవి బయటికొస్తూనే "రాబాబూ! అమ్మా



నాన్న బావున్నారా? ఎప్పుడో రెండేళ్ళ క్రితం వచ్చావు. ఆ తర్వాత ఎన్నిసార్లు రమ్మన్నా ఏదో సాకుతో దాటేశావు. పోనీలే ఇప్పటికైనా మా మీద దయ కలిగింది!..." అన్నది.

ఆదిత్యమూర్తి దంపతులు అల్లుడు మర్యాదల్లో ఒకర్ని మించి మరొకరు హడావిడి పడిపోతూ శశాంక్‌ని ఇబ్బంది పెట్టేశారు.

"అమ్మాయి కాలేజీ నుంచి రాలేదు బాబూ! నాలుగున్నరికి వస్తుంది" అన్నది మాధవి – శశాంక్ మనసును కనిపెట్టి.

"అబ్బే, అందుక్కాదులే అత్తా నేను వచ్చింది!... దారే కదా అని మధ్యలో దిగాను. అంతే! రేపు ఉదయం వెళ్ళిపోవాలి" అన్నాడు శశాంక్.

"భలేవాడివి అల్లుడూ! పండగల్లో కూడా తెరచి వుండే ఆఫీసు మీదొక్కటేనేమో..." హాస్యమాడాడు ఆదిత్యమూర్తి.

"అదిగో ప్రమద రానే వచ్చింది" అనౌన్స్ చేసింది మాధవి.

సన్నీ స్టాండు వేస్తూనే "అమ్మా..." అంటూ రాగయుక్తంగా అరుస్తూ లోనికొచ్చిన ప్రమద బావను చూడగానే చటుక్కున గుమ్మంలోనే ఆగిపోయింది.

"రామ్మా, కొత్త వాళ్ళెవరూ కాదు – శశాంక్ బావే!" అన్నాడు ఆదిత్యమూర్తి.

శశాంక్ పరీక్షగా చూశాడు ప్రమద వంక. రెండేళ్ళ క్రితం చూసిన ప్రమదకు, ఈ ప్రమదకు చాలా తేడా కనిపించింది. గతం కన్నా కాస్తఒళ్ళు చేసింది. వయసు తెచ్చిన అందం, అలంకరణ – చూడగానే బాగా సంపన్నుల అమ్మాయి అని తెలిసేలాగా వుంది.

"హలో బావా, హౌ ఆర్యూ?" అంటూ విష్ చేసింది లోపలికొస్తూ, అంటే అప్పట్నుంచి రాత్రి భోజనాల సమయం వరకు ప్రమద నాన్ స్టాప్‌గా మాట్లాడుతూనే వుంది.

శశాంక్‌ని ప్రమదని ఏకాంతంగా వదిలేసి వీధిలో ఏదో పనున్న వాడిలా ఆదిత్యమూర్తి వెళ్ళిపోతే, 'నాకు వంటింట్లో పనుంది' అని చెప్పి మాధవి లోపలికి వెళ్ళిపోయింది.

ప్రమద మాట తీరును బట్టి ఆమె వ్యక్తిత్వాన్ని, మనస్తత్వాన్ని అంచనా వేయడం మొదలెట్టాడు శశాంక. ఆమె మాటల్లో పట్టు చీరల గురించి నగల గురించి అలంకరణల గురించి సంఘంలో హోదా గురించి, ప్రెస్టేజ్ గురించి ఎక్కువగా దొర్లడం గమనించాడు.




"బావా, బిఎస్సీ అయ్యాక ఎమ్మెస్సీ చేయమంటావా?" అడిగింది ప్రమద.

"అది నీ ఇష్టం. నీకేది చెయ్యాలనిపిస్తే అది చెయ్యి".

"అదేంటి బావా, కాబోయే భర్తవి – నీ ఇష్ట ప్రకారం నడుచుకోవాలి కదా...!"

"నేను నీకాబోయే భర్తనని ఎవరన్నారు?"

"ఎవరైనా వేరే అనాలా? అమ్మ, నాన్న ఎన్నోసార్లు చెప్పుకోగా విన్నాను. నేను నీ కోసమే పుట్టానట. కాదు కాదు – నువ్వు నా కోసమే పుట్టావట! ఎంత కట్నమైనా ఇచ్చి నిన్ను అల్లుడ్ని చేసుకోవాలని అనుకోవడం విన్నాను. అయినా నాలాంటి అందగత్తె గొప్ప ఐశ్వర్యంతో వస్తే ఎవరు కాదనగలరు!? నాకన్నా అందమైన భార్య నీకెవరు దొరుకుతారు బావా...!" గర్వం తొంగి చూసిందామె మాటల్లో.

"కరెక్ట్! ఏ మగాడికైనా అంతకన్నా ఏం కావాలి?" అన్నాడు శశాంక్. అతని మాటల్లోని వ్యంగ్యం ఆమె గుర్తించలేదు.

"నేను అందంగా వుంటాను కదా బావా..!"

"కాదని ఎవరన్నారు? నువ్వు అందగత్తెవే" అన్నాడు శశాంక్.

ఆరోజు, ఆ మర్నాడు – అతి సమీపం నుంచి ప్రమదను బాగా పరిశీలించాడు శశాంక్. ఆమె ప్రతిమాటలోను, ప్రతి చర్యలోను అందగత్తెననే అతిశయం, బాగా వున్నవాళ్ళమనే అహంభావం తొంగి చూశాయి.

ఆ మర్నాడు సాయంత్రం వాళ్ళిద్దరు ఏకాంతంగా వున్న సమయంలో "బావా, నేను శ్రీపద కన్న అందంగా వుంటాను కదూ! చెప్పు బావా, శ్రీపద ఎందులోనూ నాకు సరిపోలేదు కదా...!" అన్నది ప్రమద.

శశాంక్ ఉలిక్కి పడ్డాడు "అదేం, అలా అడిగావు?" అనడిగాడు.

"నాకు తెలుసులే బావా, శ్రీపద కూడా నిన్ను పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నదని, వాళ్ళ అమ్మ, నాన్న నిన్నెలాగైనా అల్లుడిగా చేసుకోవాలని అనుకుంటున్నారని అమ్మ చెప్పింది. బావా, నీకు నేనంటే ఇష్టం కదూ...!?" అడిగింది ప్రమద.

"శ్రీపద అయితే నీలా ఇంతదూరంగా వుండి మాట్లాడదు. నీ పక్కనే, దాదాపు నా ఒళ్ళో కూచున్నట్టు అంత చనువుగా ఆప్యాయంగా మసులుతుంది" శశాంక్ ఆమె వంక క్రీగంట చూస్తూ అన్నాడు.

"నేనేనా తీసి పోయింది...!? నీ ఒళ్ళో కూచోడమే కాదు, నిన్ను నా ఒళ్ళో కూచోబెట్టుకుంటాను. నువ్వెలా చెపితే అలా నడుచుకుంటాను. పద, నా బెడ్ రూంకి పోదాం. అక్కడైతేనే మనం చనువుగా మసులుకోవచ్చు" లేచి శశాంక్ చెయ్యి పట్టుకుని, హుషారుగా బెడ్ రూం వైపు లాక్కుపోయింది ప్రమద.

మంచం మీద తను కూచుని, "ఇలా నా పక్కన కూచో బావా! నువ్వు నాకాబోయే భర్తవి. నీ కోసం నేనేం చెయ్యమన్నా సిద్ధమే!" అతని చెయ్యి పుచ్చుకుని మంచం మీదకు లాగింది ప్రమద.

శశాంక్ కూచున్నాక అతన్ని ఒరుసుకుని కూచుని అతని చేతులు తన ఒళ్ళో పెట్టుకుని "బావా, నువ్వేం చెయ్యమన్నా చేస్తాను. కాని నువ్వు నన్నే పెళ్ళి చేసుకుంటానని మాటివ్వు. శ్రీపద వాళ్ళ నాన్న ఇచ్చే కట్నం కన్న ఎక్కువ



ఇప్పిస్తాను, మా నాన్నతో చెప్పి" అంటూ అతని భుజం చుట్టూ చేతులు వేసి ముఖంలోకి చూసింది ప్రమద.

శశాంక్ ఆమెని పొదివి పట్టుకున్నాడు. ప్రమద గట్టిగా వాటేసుకుని అతని పెదాలకు తన పెదాలు ఆన్చింది. అతన్ని బలంగా తన మీదకి లాక్కుంది. అతని ముఖం మీద తన పెదాలతో ముద్రలు వేసింది.

"బావా, నీ స్పర్శ నాలో అగ్ని పర్వతాల్ని బద్దలు కొడుతోంది. నాలో ఏదో తెలియని మధురమైన బాధ. నన్ను నీలో కలిపేసుకో బావా, నన్ను నలిపెయ్యి, కొరికెయ్యి" అంటూ ఏదేదో పిచ్చిగా అంటూ లతలా అతన్ని అల్లుకుపోయింది.

శశాంక్ లోని మగాడు ఒక్కసారిగా పేట్రేగిపోయాడు. అంతకాలం నిగ్రహంతో, వివేకంతో నీతికి మారుపేరుగా బ్రహ్మచర్యాన్ని పాటిస్తున్న శశాంక్ ఒక్కసారిగా ఆమెను చుట్టేసి ఆమె పెదాలను చెక్కిళ్ళను ముఖాన్ని ముద్దులతో ముంచెత్తాడు. పెను తుఫానులా చెలరేగి ఆమె పైకి ఎగబ్రాకాడు.

ప్రమద వివశ్వతంలో వుంది. అతని వీపు మీద చేతుల్ని మరింత బలంగా బిగించి గాఢంగా అదుముకుంది. అతని జుట్టులోకి వేళ్ళు పోనిచ్చి పిచ్చిగా జట్టుకు గుంజి అతని పెదాల్ని కొరికేసింది.

"బావా, నాకేమవుతోంది? నన్నెక్కడికి తీసుకు పోతున్నావు? నాలో ఏమిటీ బాధ, నన్ను చంపెయ్యి బావా!" వేడి నిట్టూర్పులు అగ్నిశిఖల్లా అతని ముఖాన్ని కంఠాన్ని తాకుతుంటే తను వివశుడై ఆమె వస్త్రాలను ఒక్కొక్కటి లాగేస్తూ ఆమెపై పట్టుబిగించి ఒక్కసారిగా ఆమెలో లీనమై పోవాలని ఆరాట పడ్తున్న సమయంలో, ఆమె కన్యత్వం అతని బ్రహ్మచర్యం మంట కలిసి పోవడానికి కొద్ది క్షణాలు మాత్రమే వ్యవధి వున్న సమయంలో, ఎవరో వెన్నున ఛెళ్ళున కొరడాతో కొట్టినట్టుగా అదిరిపడి ఆమె మీది నుంచి లేచాడు శశాంక్.

"లేవకు. నేను చచ్చిపోతున్నా... నన్ను వదలకు..." అంటూ అతన్ని బలంగా భుజాలు పట్టి ఆపబోతున్న ప్రమదను అతి కష్టం మీద విడిపించుకుని మంచం మీద నుంచి పక్కకు దూకేశాడు శశాంక్.


"ఎవరో వస్తున్నారు..." అన్నాడు కంగారు నటిస్తూ.

అంతవరకు బుసలు కొడుతున్న కోడె నాగులా మంచం మీద అసంతృప్తితో, మన్మథ బాధతో మెలికలు తిరిగి పోతున్న ప్రమద అతని మాటలతో చటుక్కున మంచం మీది నుంచి లేచి హడావుడిగా చెదిరిన దుస్తుల్ని అరకొరగా చుట్టేసుకుని ఏమీ ఎరగని దానిలా కుర్చీలో కూలబడింది. ఇప్పుడు శశాంక్ వైపు చూడటానికే ధైర్యం చాలటం లేదామెకు.

శశాంక్ ఆమెతో మరో మాట కూడా మాట్లాడకుండా బయటకొచ్చేశాడు.

తెల్లవారుతుండగానే ప్రయాణ మవుతున్న మేనల్లుడ్ని చూసి, "అదేంటోయ్, అప్పుడే వెళ్ళిపోతున్నావా? ఇంకా పండగ రెండు రోజులుంది" అంటూ అభ్యంతర పెట్టబోయాడు ఆదిత్యమూర్తి.

"వెళ్ళాలి మామయ్యా, పని వుంది" అన్నాడు శశాంక్.





## ఊర్మిళని బుక్‌చేసుకున్న సన్నిడియోల్

చాలాకాలం నుంచి తాను తీస్తున్న 'దిల్లగీ' సినిమా కోసం ఊర్మిళని బుక్ చేసుకున్నాడు సన్నీడియోల్. ఇక ఈ సినిమా చాలా బాగా వస్తోందని సన్ని తమ్ముడు బాబీ డియోల్ పొగుడుతున్నాడంటే అర్థం వుంది. కానీ ఊర్మిళ కూడా అవకాశం దొరికినప్పుడల్లా సినిమానీ, అంతకంటే ఎక్కువగా సన్నిడియోల్‌నీ పొగిడి పారేస్తోంది. త్వరగా మ్యూజిక్ రిలీజ్ చేయమనీ, అందులో తాను చేసిన భాంగ్రా డాన్సుకి కుర్రకారు వెర్రెక్కిపోతారని కూడా చెప్తోంది.



MARKET PULSE 9738 TEL




ప్రమద "ఉండు బావా, నువ్వెళ్ళిపోతే నాకేం తోచదు" అన్నది గారంగా.

శశాంక్ ఆమె వైపు పరీక్షగా చూశాడు "నన్ను వదిలి పోలేవులే" అన్నట్టు ధీమాగా వుందామె చూపు.

"మళ్ళీ వీలు చూసుకుని వస్తాను... బై" చెప్పి అక్కడ్నుంచి వదిలాడు శశాంక్.

* * *

"ఏరా శశాంక్, ఏమిటి ఆకస్మిక దాడి! రా, రా..." అంటూ ఆప్యాయంగా మేనల్లుడ్ని ఆహ్వానించింది సుభద్ర.

"మిమ్మల్నిందర్నీ చూడాలనిపించిందత్తా, వచ్చేశాను" అన్నాడు శశాంక్.

అత్త వాళ్ళ ఇల్లు చా భాగా కట్టుకున్నారు. చాలా అందంగా అలంకరించారు. గేటు దగ్గర్నుంచి వంద అడుగుల దూరంలో కట్టారు బిల్డింగు. లోపల విశాలమైన ఆవరణ. ఆవరణలో క్రోటన్సు, పూల మొక్కలు గాలికి తలలూపుతూ అతిధులకు స్వాగతం చెపుతున్నాయి.

సుభద్ర భర్త వరప్రసాద్ కూడా సాదరంగా ఆహ్వానించాడు అల్లుడ్ని. అతను సుభద్రకు తగిన భర్త. చాలా ఆప్యాయంగా స్వంత మనిషిలా శశాంక్‌ని ఆదరించారు.

సుభద్ర అయితే చిన్న పిల్లాడ్ని పట్టుకున్నట్టు శశాంక్‌ని భుజాలు పట్టుకుని ఆప్యాయంగా లోపలికు తీసుకెళ్ళింది.

"అత్తా శ్రీపద కనిపించదేం...?" అంటూ చుట్టూ కలియచూశాడు శశాంక్.

"కాలేజికి వెళ్ళింది. ఫోన్ చేసి పిలిపించనా?" అన్నది సుభద్ర. శశాంక్ కళ్ళలోకి గుచ్చి చూస్తూ ఆమె కళ్ళు నవ్వడం శశాంక్ గమనించాడు.

"నువ్వు చిన్నతనంలో మీ ఇంట్లో కన్నా మా ఇంట్లోనే ఎక్కువ రోజులు గడిపావు. నీ మనస్తత్వం నాకు తెలీదా?" సుభద్ర గుంభనంగా చూసింది శశాంక్ వంక.

వరప్రసాద్ భార్యను మందలిస్తూ, "నువ్వు కబుర్లతోనే అబ్బాయి కడుపు నింపే లావున్నావు. ముందు భోజనం ఏర్పాట్లు చూడు, తరువాత తీరికగా మాట్లాడుకోవచ్చు..." అన్నాడు.

ప్రమద ఇంట్లోని వాళ్ళ భేషజానికి, ఇక్కడి ఈ దంపతుల ఆప్యాయతాను రాగాలని బేరీజు వేసుకోవడం మొదలెట్టింది శశాంక్ మనసు.

భోజనాల దగ్గర కొసరి కొసరి వడ్డించింది సుభద్ర. "బాబూ శశీ, ఆడపిల్ల తల్లిగా ఆశపడడం తప్పుకాదు. నువ్వు మా 'శ్రీ'ని పెళ్ళి చేసుకుంటే నాకన్నా సంతోషించే వాళ్ళుండరు. ప్రమదని నీకిచ్చి చేయడానికి మాధవి ఆదిత్యమూర్తి గారు ప్రయత్నిస్తున్నారని నాకు తెలుసు. మా 'శ్రీ'నే చేసుకోమని నిన్ను బలవంత పెట్టడం లేదు. నీ కెవరి మీద మనసుంటే వాళ్ళనే చేసుకోవచ్చు..." ఆ మాట లంటున్నప్పుడు ఆమె గొంతు వణకటం స్పష్టంగా గుర్తించాడు శశాంక్.

వరప్రసాద్ భార్యని కోపడ్డాడు. "మీ ఆడాళ్ళకి ఇలాంటి కబుర్లు చెప్పటానికి డైనింగ్ టేబుల్ కన్నా వేరేచోట దొరకదనుకుంటాను...! ముందు అబ్బాయిని కడుపునిండా తిననివ్వు. ప్రయాణ బడలికతో వున్నాడు. భోజనం కాగానే మన దక్షిణం వైపు గదిలో విశ్రాంతికి ఏర్పాటు చెయ్యి. కబుర్లు తర్వాత చెప్పుకోవచ్చు" అన్నాడు.

మూడు రోజుల తర్వాత, ఆరోజు తృప్తిగా భోం చేశాడు శశాంక్.

దక్షిణవు గదిలో ఇలా మంచం మీద మేను వాల్చాడో లేదో మొద్దు నిద్ర పట్టేసింది.

అత్త నిద్రలేపే వరకు లేవలేదు.

"అరే శశీ! శ్రీపద వచ్చింది. నిన్ను చూడాలని తహతహలాడుతోంది".

నిద్రమత్తు వదిలి లేచి కూచున్నాడు. గది బయట శ్రీపద. సన్నగా పొడవుగా హుందాగా కన్నుల పండువ చేసే విగ్రహంతో సోగకళ్ళతో, అలంకరణలు అనవసర ఆభరణాలు లేకుండా మెడలో సన్నటి బంగారు గొలుసుతో చాలా ఆకర్షణీయంగా కనిపించింది శశాంక్ కళ్ళకు. వెంటనే అతని మనోఫలకం మీద శ్రీపద పక్కన ప్రమద వచ్చి నిల్చుంది. ప్రతి అంశంలోను ఇద్దర్నీ బేరీజు చేయడం మొదలెట్టిందతని మనసు.

"రామ్మా, అలా నిల్చుండి పోయావేం?



## శిల్పాశెట్టి బాడ్‌లక్

ఒకసారి అక్షయ్ కుమార్‌కి కాబోయే భార్యగా ఇండస్ట్రీ అంతా ముద్ర పడిపోయాక, ఇక శిల్పాని తమ సినిమాలో బుక్‌చేసినా తమకి పెద్దగా లాభంలేదని నిర్మాతలు దూరం దూరంగా తిరుగుతున్నారు. సరే బేరాలెలాగూ లేవుకదా! కనీసం పెళ్ళి అయినా తొందరగా చేసుకుందాం అని అక్షయ్‌ని వొప్పించే లోపల అక్షయ్ కుమార్ తండ్రికి అర్జంటుగా ఆపరేషన్ అవసరమయ్యి అమెరికా వెళ్ళాల్సి వచ్చింది. దాంతో కనీసం ఇంకో ఆరు నెలలు ఆగక తప్పదన్నమాట.

పరాయి వాడేం కాదు – మేనమామ కొడుకే కదా!" శ్రీపదను పిలిచింది సుభద్ర.

శ్రీపద మెల్లగా అడుగులో అడుగు వేస్తూ గదిలోకొచ్చి శశాంక్ వంక బిడియంగా చూస్తూ "బావున్నారా బావా!" అనడిగింది. ఆమె గొంతులోని మార్దవానికి, శ్రావ్యతకు ముచ్చట వేసిందతనికి.

"అయామ్ ఆల్‌రైట్! బాగా చదువుతున్నావా?" పలకరించాడు శశాంక్.

సుభద్ర ఏదో పని వున్న దానిలా అక్కడ్నుంచి వేగంగా బయటకు వెళ్ళిపోయింది.

"ఇలా కూచో శ్రీపదా" మంచం వైపు చూపించాడు శశాంక్.

"ఇలా కూచుంటాలే బావా!" స్టూలు దగ్గరకు లాక్కుని కూచుంది శ్రీపద.

ఆమెను పట్టిపట్టి చూస్తున్నాడు శశాంక్. ఆమె అందం పున్నమినాటి వెన్నెలలా, పిల్లగాలి స్పర్శలా, చల్లగా వుంది. కోల మొహంలో చారడేసి కళ్లు. కాటుక అద్దినట్టుంది – ఇంకా నల్లగా, మొహమంతా 'కళ్ళు'గా వుంది. పచ్చని మేనిఛాయ. పలచటి చెక్కిళ్ళు సన్నగా సంపెంగను తలపించే నాసిక. గులాబిరంగు ఓణీ, ఎంబ్రాయిడరీ చేసిన మల్లెపూవు లాంటి పరికిణీ, తెల్లటి బ్లవుజు ధరించింది.

'ఇంకా చీరలు కట్టడం లేదా?' అని అడిగెయ్యబోయి నాలిక్కరచుకున్నాడు శశాంక్.

ఆ దుస్తులు ఆమె అందాల్ని ద్విగుణీకృతం చేస్తున్నాయి. శంఖం లాంటి మెడలో ఒంటి పేట గొలుసు అందంగా అమరి పోయింది.

సర్వం మరచి తాను ఆమెనే తదేక దీక్షగా చూస్తున్నా నన్న విషయమే గుర్తు రాలేదు శశాంక్‌కి. ఆమె శరీరంలోని ఒంపు సొంపుల్ని అందంగా అమరిన ఎత్తు పల్లాలను చూడడం లేదతను. ఆమె ఎంతో పవిత్రమైన దేవతలా, తన చేయి తాకినంతనే మలినమై పోతుందేమోనన్నంత స్వచ్ఛంగా, స్నిగ్ధంగా వుంది.

"బావా!" శ్రీపద పిలుపు వెన్నెల సోనలా శశాంక్ చెవులకు సోకింది. ప్రేమగా ఆమె కళ్ళలోకి చూశాడు.

"మిమ్మల్ని చిన్నతనం నుంచి ఎంతోగానో ఆరాధిస్తున్నాను. మనసా వాచా కర్మణా మిమ్మల్నే నమ్ముకున్నాను. దాన్ని ప్రేమ అనండి, ఆరాధన అనండి, పిచ్చి అనండి – ఏదైనా కానీండి. కాని మీరులేని నన్ను నేనూహించుకోలేను. నా జీవితమే వ్యర్థం. ఇంతకన్నా నా గురించి ఏమీ చెప్పలేను... మీ మనసులో ప్రమద




మొదల్తూ వుంటే – ఆమె రూపాన్ని చెరిపేసుకోమనే అధికారం గాని, అత్యాశగాని నాకు లేవు. మీరు అవునన్నా కాదన్నా నేను మీదాన్ని. జీవితాంతం మీదానిగానే వుండిపోతాను. మీరు నన్ను చేసుకోక పోయినా!" తన్మయత్వంతో, ఏవో మరో లోకం నుంచి మాట్లాడుతున్నట్టుగా మంద్రంగానే అయినా స్పష్టంగా తన మనసులోని మాటను అతని ముందుంచింది శ్రీపద.

ఆమె కొద్దిక్షణాలు ఆగింది. ఆమె ఇంకా అలా మాట్లాడుతూ వుంటే ఎన్ని గంటలయినా, ఎన్ని యుగాలైనా వింటూ వుండి పోవాలనిపించింది శశాంక్‌కి. ఝంఝామారుతానికి, చల్లని పిల్లగాలికి వున్న వ్యత్యాసం – ప్రమద, శ్రీపదల మధ్య స్పష్టంగా కనిపిస్తోందతనికి.

"బి.ఎస్సీ అయ్యాక ఏం చెయ్యాలనుకుంటున్నావు?" అడిగాడు శశాంక్.

"కంప్యూటర్స్‌లో మాస్టర్స్ డిగ్రీ చెయ్యాలని వుంది" తన మనసులోని మాట బయట పెట్టింది.

"యూమీన్ ఎం.సి.ఏ నా?"

తలూపింది శ్రీపద.

"ఒకవేళ నేను ప్రమదనే పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించుకుంటే ఏం చేస్తావు?" ఆమె ముఖంలోకి సూటిగా చూస్తూ అడిగాడు శశాంక్.

"ఏం చేస్తాను? నా అదృష్టం అంతవరకే అనుకొని, జీవితాంతం మిమ్మల్నే తలచుకుంటూ మీ తలపుల్లోనే జీవిస్తాను. అంతేగాని నా జీవితంలో మరో మగాడిని భర్తగా ఆహ్వానించే ప్రసక్తి లేదు బావా!" ఆమె గొంతులో స్థిర నిర్ణయం ధ్వనించింది.

"ఇలా మంచం మీద కూచోమంటే వద్దని, ఆ స్టూలు మీద కూచున్నావు. అంటే నా మీద నమ్మకం లేదనే కదా! నేను నిన్నేమైనా చేస్తానేమోనని భయంతోనే కదా...!" శశాంక్ చీకట్లోకి బాణాం వదిలాడు.

"మీరు నన్నర్థం చేసుకోలేదు బావా? నా మనసు మీద అధికారం సంపాదించిన వారు. నన్నేదైనా చెయ్యాలని అనుకుంటే – మీ సుఖం కోసం, సంతోషం కోసం మనస్ఫూర్తిగా నా సర్వస్వం అర్పించడానికి ఎప్పుడూ సిద్ధమే! కాని నా బావ అంత కుసంస్కారి అని, ఓ కన్నెపిల్ల జీవితాన్ని నాశనం చేసే కిరాతకుడని నేను కల్లోకూడా ఊహించలేను. ఎందుకంటే మీరంటే ఏమిటో మీ వ్యక్తిత్వం ఎంత ఉన్నతమైనదో నా కన్నా బాగా అర్థం చేసుకొన్న వాళ్ళెవరూ వుండరు గనుక!" శ్రీపద గొంతులో అదే లాలిత్యం అదే మాధుర్యం!

మంచం మీదనుంచి లేచి, శ్రీపదను అతి సమీపంగా వచ్చి రెండు చేతులతోను ఆమెను పైకి లేపి, గాఢంగా ఆమె నుదిటి మీద ముద్దు పెట్టుకున్నాడు శశాంక్.

* * *

ఇంటికి తిరిగొచ్చిన కొడుకును గుమ్మంలోనే ఎదుర్కొని "ఏం నాన్నా! ప్రమద నచ్చింది కదూ...!" అనడిగింది రాజ్యలక్ష్మి.

"ప్రమద నచ్చలేదంటే బాధ పడతావా అమ్మా...? శ్రీపద అంటే నీ కిష్టం లేదా?" అడిగాడు శశాంక్.

"బాబూ నిన్ను పంపించేటప్పుడే చెప్పాం – నువ్వు వాళ్ళిద్దరిలో ఎవర్ని చేసుకున్నా కోడలిగా మనస్ఫూర్తిగా స్వీకరిస్తాను" అన్నది రాజ్యలక్ష్మి.

"అయితే నీ కోడలు శ్రీపద... వేసవిలో ముహూర్తాలు పెట్టించడానికి నాకభ్యంతరం లేదమ్మా..." చెప్పాడు శశాంక్.